ప్రజాశక్తి
ఆదివారం 11 మే 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

మార్కెట్ మాయాజాలం

రైతుల వద్ద తక్కువ ధరకు కొని అధిక ధరకు విక్రయం

ప్రజాశక్తి–గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఈ ఏడాది అపరాల ధరలు గణనీయంగా తగ్గాయి. ఈ ఏడాది అపరాల సాగు ఆశించిన స్థాయిలో జరగకపోయినా వ్యాపారులు సిండికేట్ కావడం వల్ల ధరలు భారీగా తగ్గాయి. రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన వ్యాపారులు రిటైల్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నా నియంత్రించే యంత్రాంగం కొరవడింది. గుంటూరులో ఈ ఏడాది సాధారణ రకాలు క్వింటాలు రూ.9 వేలు మించలేదు. కానీ మార్కెట్‌లో కిలో మిర్చి ఇప్పటికీ రూ.250 పలుకుతోంది. అలాగే కారం కిలో రూ.400 నుంచి రూ.500కి విక్రయిస్తున్నారు. గత ఏడాది ఇదే రోజుల్లో కందులు క్వింటాలు రూ.10 నుంచి రూ.12 వేలు పలకగా ఈ ఏడాది ప్రస్తుతం రూ.6500 నుంచి రూ.7500 మాత్రమే పలికింది. మార్కెట్‌లో కందిపప్పు ధర రూ.130 నుంచిరూ.150కి విక్రయిస్తున్నారు.

మినుములు క్వింటాలు రూ.5 వేలకు కొనుగోలు చేశారు. కానీ మార్కెట్‌లో మినప గుళ్లు కిలో రూ.130కి తగ్గడం లేదు. శనగ ధరలు క్వింటాలు గత ఏడాది రూ.8 వేల వరకు పలకగా ఈఏడాది రూ.5 వేలకు తగ్గాయి. పచ్చి శనగ పప్పు కిలో రూ.90నుంచి రూ.100కి విక్రయి స్తున్నారు. మార్కెట్‌లో ఎప్పటి కప్పుడు వస్తున్న మార్పులపై సంబంధిత శాఖలు జోక్యం చేసుకుని వినియోగ దారుడికి వెసులు బాటు కల్పించేందుకు కృషి చేయడం లేదు. అయితే రైతుల వద్ద సరుకు కొనే ముందు ఎగుమతులు లేని చెబుతూ వచ్చారు. వివిధ దేశాలకు ఈ ఏడాది మిర్చి ఎగుమతులు లేని చెబుతూ మూడు నెలల కాలంలో దాదాపు కోటి టిక్కిల మిర్చిని గుంటూరు యార్డులో రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేశారు. ధర తగ్గించి కొనుగోలు చేసి రిటైల్‌లో అధిక ధరలకు విక్రయించు కోవడం వల్ల వ్యాపారులు లబ్ధిపొందు తున్నారు. దీంతో భారీగా పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రైతులకు నిరాశ ఎదురవు తోంది. రాష్ట్రంలో ఉత్పత్తులు బాగున్నా ఇతర దేశాల నుంచి దిగు మతులతో శనగ, కంది ధరల పతనానికి దారితీసింది. ఆస్ట్రేలియా

2 లో

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

కార్మికులకు ఉరితాళ్లు లేబర్ కోడ్‌లు

- కేంద్రప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలు తిప్పికొట్టాలి

20న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : కార్మిక సంఘాల నాయకుల పిలుపు

ప్రజాశక్తి–గుంటూరు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈనెల 20న దేశ వ్యాప్త సమ్మెను జిల్లాలో జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక కొత్తపేట మల్లయ్యలింగం భవన్‌లో జిల్లా సదస్సు నిర్వహించారు. ఎఐటియుసి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్‌కుమార్, బి.లక్ష్మణరావు సదస్సుకు అధ్యక్షత వహించారు. తొలుత పాకిస్తాన్‌తో యుద్ధంలో మరణించిన మురళినాయక్‌కు నాయకులు పూలు వేసి నివాళి అర్పించారు. పహల్గామ్ మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ కార్మికులు రక్తం చిందించి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్‌లకు అనుకూలంగా లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. ఇవి కార్మికుల హక్కులకు ఉరితాళ్లని అన్నారు. సంఘటితం అయ్యే హక్కును, యజమానితో బేరసారాలు చేసే హక్కును, సంఘం పెట్టుకునే హక్కును లేబర్ కోడ్‌లు కాలరాస్తున్నా యన్నారు. ముఖ్యంగా 8 గంటల పని విధానానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. కార్మికులు 12 గంటలు... 14 గంటలు పనిచేయాలని, కంపెనీలకు కట్టుబానిసలుగా మార్చాలని ప్రయత్నం జరుగుతుం దన్నారు. లేబర్ కోడ్‌లలో పొందుప రిచిన ఫిక్స్ టర్మ్ ఎంప్లాయి

2 లో

కొత్త పించన్లకు దక్కని మోక్షం

వీక్షణం

8వ పేజీలో

రాజధాని పేరుతో ప్రజాధనం వృధా!

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి తోనే ప్రగతి సాధ్యం

మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

▶ 2లో

సిహెచ్‌ఒల సమ్మెకు ఏఎన్‌ఎంల సంఘం మద్దతు

▶ 8లో

టెన్త్ ర్యాంకర్లకు యుటిఎఫ్ అభినందన

- ఇళ్లకు వెళ్లి విద్యార్థులు, తల్లిదండ్రులకు సత్కారం

27 మంది జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు అరండల్ పేట,పట్టాభిపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో శనివారం పేకాట ఆడుతున్న స్థావరాలపై లిపోలీసులు మెరుపు దాడి చేసి 27 మందిని అరెస్టు చేసి రూ.1.71 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్టు పశ్చిమ డిఎస్‌పి అరవింద్ తెలిపారు.అరండల్‌పేట 9వ లైనులో 17 మందిని అరెస్టు చేసి రూ.81 వేల నగదు, బృందావన గార్డెన్స్‌లోని ఒక లాడ్జిలో 10 మందిని అరెస్టు చేసి రూ.90 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. పేకాట ఆడేవారిని ఉపేక్షించబోమని దాడులు కొనసాగుతాయని తెలిపారు.

మార్కెట్ మాయాజాలం

(మొదటి పేజీ తరువాయి)

నుండి శనగ దిగుమతులు, మయన్మార్ నుండి కందుల దిగుమతి వల్ల ఉమ్మడి జిల్లాలో ఈ పంటలను సాగు చేసిన రైతులకు నష్టాలు మిగులుస్తున్నాయి. గత 4 నెలల కాలంలో శనగ, కంది, మినుము, పెసర ఉత్పత్తులకు క్వింటాకు సగటున రూ.3 వేల వరకు ధర తగ్గింది. కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి వరకు దిగుమతులకు అవకాశం కల్పించడం వల్ల పప్పు ధాన్యాల ధరలు మరింత తగ్గే అవకాశం ఉందనియ వ్యాపార వర్గాలు తెలిపాయి. దీంతో ఒక వైపు ధరలులేక మరో వైపు నానాటికి పెరిగిపోతున్న సాగువ్యయం వల్ల రైతులకు నిరాశ మిగులుతోంది. పెరిగిన పెట్టుబడులతో పాటు ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సహం లేకపోవడం వల్ల 2024-25 వార్షిక సంవత్సరంలో ఖరీఫ్, రబీలో అపరాల సాగు గణనీయంగా తగ్గింది. ఖరీఫ్‌లో ఆగస్టు 31, సెప్టెంబరు 1న సంభవించిన తుపాను వల్ల అతి భారీ వర్షాలతో అపరాల పంటలు నీటమునిగి దెబ్బతిన్నాయి. ఉత్పత్తి కూడా తగ్గింది. అయినా రైతులు ఉత్పత్తులు విక్రయించే సమయానికి ధరలు తగ్గాయి. ఈ ఏడాది అన్ని రకాల పంటలను విక్రయించే సమయంలో రైతులు నష్టపోగా వినియోగదారులకు కూడా ధరల భారం ఏమాత్రం తగ్గలేదు.

సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ ఎస్ జయసూర్య

సకాలంలో తీర్పులు ఇవ్వాలి

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

న్యాయమూర్తి పదవి ఎంతో పవిత్రమైనదని దాని విలువ కాపాడబడాలంటే సకాలంలో తీర్పులు ఇచ్చేందుకు న్యాయమూర్తులు కృషి చేయాలని గుంటూరు జిల్లా ఇన్చార్జి న్యాయమూర్తి జస్టిస్ ఎన్ జయ సూర్య తెలిపారు. గుంటూరు జిల్లా ప్రధాన న్యాయస్థానం కోర్ట్ హాల్లో శనివారం న్యాయపరిమితి చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి సాయి కళ్యాణ చక్రవర్తి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని న్యాయమూర్తులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ జై సూర్య మాట్లాడుతూ కేసులపై సమస్యలపై మంచి అవగాహనను పెంచుకొని మంచి తీర్పులను వెలువరించాలన్నారు. సీనియర్ న్యాయవాదులను గౌరవిస్తూ వారు చెప్పే ఆర్గుమెంట్సును బాగా అవగాహన చేసుకుని మంచి నాణ్యమైన తీర్పులను వెలువరించాలన్నారు. న్యాయవాదులతో సఖ్యతతో వారి సహకారంతో ఎక్కువ కేసులను పరిష్కరిస్తూ కేసుల పెండెన్సీని తగ్గించాలన్నారు. కేసులు పెండియన్సీని తగ్గించడానికి అందరితో కలిపి ఒక కార్యక్రమం నిర్వహిద్దాం అన్నారు ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా మంచి తీర్పులు వెలువరిస్తూ న్యాయ శాఖ కక్షిదారుల మన్న లను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ ఏ విశేష సాయి, జస్టిస్ బి శివశంకరరావులు పాల్గొని కాలపరిమితి చట్టం తో పాటు కోర్టులలో న్యాయమూర్తులు వ్యవహరించవలసిన పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఎల్ సత్యవతి, వై నాగరాజు, సిహెచ్ విఎస్ శ్రీనివాసరావు, ఆర్ శరత్ బాబు, జి చక్రపాణి, నీలిమ పర్వి సుల్తానా బేగం తో పాటు జిల్లాలోని న్యాయమూర్తులు పాల్గొన్నారు.

రాజధాని పేరుతో ప్రజాధనం వృధా!

రాష్ట్ర సమగ్ర అభివృద్ధితోనే ప్రగతి సాధ్యం : జనచైతన్య వేదిక సదస్సులో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దేశంలోని చాలా రాజధానులు పారిశ్రామి కంగా, ఆర్ధికంగా అభివృద్ధి చెందాయని కానీ ఎక్కడా ఇంత భారీగా ప్రజాధనం వెచ్చించి నిర్మాణాలు చేపట్టలేదని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు పేర్కొన్నారు. శనివారం గుంటూరులో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర సమగ్రాభివద్ధి పై జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరా వతి రాజధాని పేరుతో 58వేల ఎకరాలు సమీకరించిందని ఇప్పుడు మళ్లీ మరో 44 వేల ఎకరాల సాగు భూములను రైతుల నుండి తీసుకొని ప్రపంచంలోనే 5 వ అతిపెద్ద రాజ ధానిగా నిర్మించాలని పగటి కలలు కంటు న్నారని తెలిపారు. దీనికోసం కనీసం లక్ష కోట్లు అప్పులు చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాజధాని ఢిల్లీ 83 కిలో మీటర్ల పరిధిలో, చెన్నై, బెంగళూరు లకు 62 కీ.మీ మేర ఓటర్ రింగ్ రోడ్ లు ఉండగా, కేవలం లక్ష జనాభా మాత్రమే ఉన్న అమరావతికి 197 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ నిర్మించ తలపెట్టడం ప్రజాధనాన్ని వధా చేయడమేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన నిర్ణయాలు సంబంధిత మేధావులు, నిపుణులతో సంప్రదించకుండానే ఏక పక్షంగా చేస్తుందని, మూగ ప్రజలు, చెవిటి ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయలేవన్నారు. చైతన్య, నారాయణ, భాష్యం లాంటి కార్పొరేట్ విద్యా సంస్థల్లో 10శాతం మేర ప్రతిభ గల పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించాలని కోరారు. మహారాష్ట్రల్లో 167, ఉత్తర ప్రదేశ్ లో 116, కర్ణాటకలో 75 షుగర్ ఫ్యాక్టరీలు ఉండగా మన రాష్ట్రంలో కేవలం 5 మాత్రమే ఉండడం చేదు వాస్తవ మన్నారు. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ గత ప్రభు త్వంలో వేలాది కోట్ల రూపాయలు అవినీతి చేసిందని బహిరంగంగా మాట్లాడి, హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసిన చంద్రబాబు నాయుడు మరలా షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ చేతిలో విద్యుత్ రంగాన్ని పెట్టడం దారుణమన్నారు. విద్యుత్ ఒప్పందాల విషయంలో జగన్ బాటలోనే చంద్రబాబు పయనిస్తున్నారని, ప్రజలపై భారం వేయడంలో ఇద్దరూ ఒక్కటేనని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయడానికి అధికార పార్టీలు, ప్రధాన ప్రతిపక్షం కేంద్రంపై ఒత్తిడి తెచ్చే స్థితిలో లేవన్నారు. నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా 80 వేల కోట్లతో పోలవరం - బనకచర్ల భారీ ప్రాజెక్టును తెరపైకి తీసుకొని వస్తున్నారని, ఇది ఆంధ్రప్రదేశ్ కు గుదిబండగా మారనుంద న్నారు. విశాఖ ఉక్కు అవసరమైన బొగ్గు గనులను కేటాయించక పోవడం వలన నష్టాలకు గురి అవుతుంటే, మరోవైపు ప్రైవేటు రంగంలో ఆర్సేలర్ మిట్టల్ కు ఎర్ర తివాచి పరచి స్టీల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇచ్చి, బొగ్గు గనులు కేటాయించడం విచారకరమన్నారు. సభకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రతి నెలా 6వేల కోట్ల రూపాయల వడ్డీలు చెల్లిస్తూ ఉన్న రాష్ట్రంలో నేటి ప్రభుత్వం వాస్తవాలకు దూరంగా గత 11 నెలల్లో మరో లక్షా 50 వేల కోట్లు అప్పులు చేసి అనుత్పాదక రంగాలకు ఖర్చు చేయడం అవివేకమన్నారు. ప్రముఖ విద్యావేత్త ప్రొ.డి.ఎ.ఆర్. సుబ్రహ్మ ణ్యం, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొ. ఎన్. వేణుగోపాలరావు, మానవత చైర్మన్ పావులూరి రమేష్, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, రాజ్యాంగ చర్చావేదిక కన్వీనర్ అవధానుల హరి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

కార్మికులకు ఉరితాళ్లు లేబర్ కోడ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

మెంట్ సిస్టర్ ద్వారా కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోతున్నారని, యజమాని ఎప్పుడైనా తొలగించే అవకాశం ఉందన్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర్యదేశంలో స్కీమ్ వర్కర్లు, కార్మికులు కనీస వేతనాల కోసం పోరాడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. పోరాటాల ద్వారానే ఈ విధానాలను అడ్డుకోగలమన్నారు. జిల్లాలో సమ్మెను ఐక్యంగా జయప్రదం చేయాలని కోరారు. ఎఐటియుసి గౌరవాధ్యక్షులు వి.రాధా కృష్ణమూర్తి మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండే కార్మికులపై దాడి చేస్తున్నాడన్నారు. ప్రస్తుతం ఓవైపు పాకిస్తాన్‌తో యుద్ధం జరుగుతుంటే..మరోవైపు కేంద్రం దేశంలోని కార్మికులపై యుద్ధం చేస్తుందన్నారు. ఉద్యోగు లకు సామాజిక భద్రత కరువైందన్నారు. పర్మినెంట్ ఉద్యోగాలు లేవని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానమే కొనసాగుతు oదన్నారు. తాత్కాలిక నియామకాల ద్వారా వేతనాల భారీ వ్యత్యాసాలు చూపిస్తూ కార్మికుల్ని దోచుకుం టున్నాయన్నారు. అడ్డగోలుగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు, రైతులు ఐక్యంగా పోరాడాలన్నారు. సదస్సులో ఎఐఎఫ్‌టియు న్యూ రాష్ట్ర నాయకులు కె.కోటయ్య, ఎపిటిఎఫ్ నాయకులు మేకల రవి, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.కృష్ణ, వైఎస్‌ఆర్‌టియు జిల్లా అధ్యక్షులు పవన్ మాట్లాడుతూ సమ్మె డిమాండ్ల నెరవేరేంత వరకూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం సమ్మె సన్నాహకంగా చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలకు సదస్సు ఆమోదం తెలిపింది. 12, 13 తేదీల్లో వర్తక, వాణిజ్య సంఘాలకు, అధికారులకు నోటీసులు ఇవ్వాలని, 14, 15 తేదీల్లో మండల స్థాయిలో సమావేశాలు, 16, 17 తేదీల్లో గ్రామ, గ్రామాన విస్తృత ప్రచారం, 18న మండలాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించారు. సదస్సులో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎం.హను మంతరావు, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు ఎండి.సలీం, బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు కిషోర్ తదితరులు ప్రసంగించారు.

హాజరైన కార్మికులు

ప్రజల సొమ్ము దొంగల పాలు

- మాజీ సీఎం ఇంటి సమీపంలో డెకరేషన్ లైట్లు మాయం
- గ్రానైట్ రాళ్లది అదే దారి .. పాడైపోయిన రోడ్డు
- పచ్చదనం ఆవిరి

ప్రజాశక్తి- తాడేపల్లి

రాజుల సొమ్ము రాళ్లపాలు అనే సామెతను నిజం చేస్తూ తాడేపల్లిలో కోట్లాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంటి ముందు చేసిన అభివృద్ధి పనులు దొంగల పాలు అయ్యాయి. భరతమాత విగ్రహం నుండి ఆంధ్ర రత్న పంపింగ్ స్కీమ్ వరకు ఒకటిన్నర కిలోమీటర్ రోడ్డు అభివృద్ధి చేశారు. ఇక్కడున్న పేదల ఇల్లును తొలగించి, వారికి నష్టపరిహారం ఇచ్చి ఆత్మకూరు దగ్గర ఇళ్ల స్థలాలు కూడా ఇచ్చారు. ఇక్కడే మాజీ ముఖ్యమంత్రి రెండెకరాల స్థలంలో పెద్ద భవంతి ఏర్పాటు చేసుకున్నారు. ఆయన అధికారంలో ఉన్నంతకాలం ఆ రోడ్డుపై సీఎం భద్రత పేరుతో సామాన్య ప్రజలను ఎవర్ని అనుమతించలేదు. ప్రభుత్వం మారిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఈ దారిని వినియోగించుకుంటున్నారు. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి బాగు చేసిన ఈ రోడ్డు మాజీ సీఎం ఇంటి సమీపంలో పాడైపోయి వాహందారులను ఇబ్బందులకు గురి చేస్తుంది. ఇప్పటికే అనేకమంది ఈ గుంతల్లో పడి గాయాల పాలయ్యారు. ప్రస్తుతం ప్రమాదాల నివారణకు ఆ ప్రాంతంలో పోలీస్ నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేసి మామా అనిపించారు. ఈ రోడ్డు మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయటంతో పాటు రోడ్డుకి ఇరువైపులా డెకరేషన్ లైట్లు ఏర్పాటు చేశారు. డెకరేషన్ లైట్లు ఇప్పటికే దొంగలు ఎత్తుకెళ్లారు. మధు సీఎం జగన్మోహన్ రెడ్డి ఇంటి ప్రధాన ద్వారం ముందు దగ్గర నుండి అర కిలోమీటర్ మేర పెద్ద ఎత్తున గ్రీనీ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వీటికి నీరు పోసే దిక్కు లేక ఎండిపోయి మొక్కలు బోరు మంటున్నాయి. ఇక్కడ గ్రీన్ టీ ని కాపాడగలిగితే చుట్టుపక్కల అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్న అనేకమంది పెద్దలు మరియు వీఐపీలు అక్కడ ఆహ్లాదం పొందే అవకాశం ఉంది. కాకపోతే మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రజలు కూర్చోవడానికి వీలుగా బెంచీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం కూడా ఉంది. చెట్లకు నీళ్లు పోసే నాధుడు లేక పచ్చదనం, పరిశుభ్ర 0 ఇక్కడ వెక్కిరిస్తుందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన సెంటర్ డివైడర్ పై వేసిన గ్రానైట్ రాళ్లు కూడా దొంగలు ఎత్తుకు పోతున్నారు. పక్కనే పంట కాలువ, ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్న ఈ ప్రాంతాన్ని రాజకీయాలు పక్కనపెట్టి అభివద్ధి చేయాలని పట్టణ పౌరుల సంక్షేమ సంఘం నాయకులు కే శేషయ్య అధికారులను కోరారు.

జిల్లాలో రౌడీయిజం అణచివేత లక్ష్యంగా పనిచేస్తున్నాం

- పాత కేసులలో శిక్షలు త్వరితగతిన పడేలా చేస్తాం
- పిడి యాక్ట్, అవసరమైతే నగర బహిష్కరణకు వెనుకాడం
- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ప్రజాశక్తి - తెనాలి

జిల్లాలో రౌడీషీటర్ల ఆగడాలకు పూర్తిస్థాయిలో కళ్లెం వేసే దిశగా పనిచేస్తున్నామని, కచ్చితంగా మెరుగైన ఫలితాలు సాధిస్తామని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ చెప్పారు. రౌడీ షీటర్ల కదలికలపై వివరాలు సేకరించేందుకు శనివారం తెనాలి వచ్చిన ఆయన పట్టణంలోని టూ టౌన్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం రౌడీషీటర్లు, వారి కదలికలు, వారిపై ఉన్న కేసులు, వారు కౌన్సిలింగ్ కు స్టేషన్కు హాజరవుతున్న వివరాలను డీఎస్పీ బి.జనార్ధన రావు ద్వారా తెలుసుకున్నారు. యడ్ల లింగయ్య కాలనీ, మారీస్‌పేట, పాండురంగపేట, ఐతానగర్ తదితర ప్రాంతాలలో రౌడీ షీటర్ల ఇళ్లకు వెళ్లి, వారి కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడారు. కుటుంబ

రౌడీషీటర్‌కు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్పి

నేపథ్యాన్ని కూడా తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న రౌడీషీటర్లకు ఆయన నేరుగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రౌడీషీటర్ల కదలికలపై పోలీసుల నిఘా, వారికి నిర్వహిస్తున్న కౌన్సిలింగ్, రౌడీ షీటర్లు కౌన్సిలింగ్కు హాజరవుతున్నారా లేదా అన్న విషయాలను తెలుసుకునేందుకు పర్యటించినట్లు చెప్పారు. రౌడీషీటర్ల ఆగడాలకు పూర్తిస్థాయిలో చెక్ పెట్టే యోచనలో ఉన్నామన్నారు. గతంలో వారిపై ఉన్న కేసులను కూడా పరిశీలిస్తున్నామని, వాటిలో త్వరితగతిన శిక్షలు పడే విధంగా ప్రయత్నిస్తున్నామన్నారు. కేసులలో ఉన్నవారు తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని ఉపేక్షించేది లేదన్నారు. రౌడీషీటర్ విజయ్‌పై పిడి యాక్ట్ ప్రయోగించామని, త్వరలో మరికొందరిపై కూడా పిండి యాక్ట్ ప్రయోగిస్తామని న్నారు. రూ.5లక్షల పూచీ కత్తుతో బైండోవర్ జరుగుతుందని, నిబంధనలను ఉల్లంఘించిన వారు రూ. 5 లక్షలు జరిమానా చెల్లించాలని లేనిపక్షంలో జైలు శిక్ష తప్పదన్నారు. ఇటీవల ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన రౌడీషీటర్ అన్నం రమేష్‌కు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కెవి గోపాలకృష్ణ రిమాండ్ విధించిన సంగతి గుర్తు చేశారు. రౌడీషీటర్లు ప్రవర్తన మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట డిఎస్పీ బి.జనార్ధనరావు, సిఐలు ఎస్ఐలు ఉన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం : అర్బన్ సిఐ వీరనాయక్

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు అర్బన్ ప్రాంతంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతామని పొన్నూరు అర్బన్ సీఐ వీరనాయక్ హెచ్చరించారు. పొన్నూరు అర్బన్ స్టేషన్ లో శనివారం ఎస్సై శ్రీహరి తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. పొన్నూరు పట్టణంలో పేకాట , మట్కా జట్కా, అక్రమ రేషన్ తరలింపు, మద్యం సేవించి విచ్చలవిడిగా రోడ్లపై ద్విచక్ర వాహనాలు పై తిరుగుతూ అల్లర్లు చేసే వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొన్నూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. పాదాచారులు,వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే వ్యాపారులకు కఠిన శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. పట్టణ కూడళ్ళలో విచ్చలవిడిగా మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రూపు తగాదాలు అల్లర్లకు పాల్పడిన వ్యక్తులతో పాటు రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అర్బన్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణ కలిగించేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అని ఆయన కోరారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

5 ఎకరాల వరిగడ్డి వామి దగ్ధం.. రూ. లక్ష ఆస్థి నష్టం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో నల్లగార్లపాడు గ్రామంలో శనివారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన ఎగిటి ఆంజనేయులు, ఎగిటి వెంకటేశ్వర్లు కు చెందిన 5 ఎకరాల వరిగడ్డి వాములు దగ్ధమయ్యాయి. వారిరువురి వరిగడ్డి వాములు పక్క పక్కనే ఉన్నాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో వారిరువురికి చెందిన వరిగడ్డి వాముల నుండి పెద్ద ఎత్తున మంటలు రావడాన్ని గమనించి గ్రామస్థులు అధిక సంఖ్యలో అక్కడకు వెళ్ళారు. మంటలు ఆర్పేందుకు తీవ్రప్రయత్నాలు చేశారు. అయినా అదుపులోకి రాలేదు. సమాచారం తెలుసుకున్న నరసరావుపేట అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదం జరగటానికి గల కారణాలు తెలియలేదు.

అక్రమ కేసులపై విచారణ చేపట్టాలి : వైసిపి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

తాడికొండ పోలీసులు బనాయించిన అక్రమ కేసులపై పూర్తిస్థాయి విచారణచేసి చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ వనమా బాల వజ్ర బాబు (డైమండ్‌బాబు) శనివారం గుంటూరులో జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. దళిత మహిళ కల్పనపై అక్రమ కేసులుపెట్టి అర్ధరాత్రి వేళ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడం నిబంధనలకు విరుద్ధం అన్నారు. తాడికొండ పోలీసులు జనసేన కార్యకర్తలు వచ్చిన తప్పుడు ఫిర్యాదులపై వైసిపి వారిని వేధించారని నలుగురిని అక్రమంగా అరెస్టు చేశారని వారు ఆరోపించారు. అలాగే తనపైన, మాజీ సిఎంజగన్‌పైనా వ్యక్తిగతంగా కించపరుస్తూ అనుచితంగా పోస్టులు పెట్టిన టిడిపి కార్యకర్తలు సీమ రాజు, కె.ఆర్‌పి వారిపై తాను ఫిర్యాదు చేసి 10 రోజులు అవుతున్నా ఇంత వరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లీగల్ సెల్ నాయకులు సిడి భగవాన్, రామకఅష్ణారెడ్డి ,కల్లం హరికఅష్ణ రెడ్డి,మొండితోక శ్రీనివాస్, కోటి, క్రాంతి, వైసిపి నాయకులు కొరటిపాటి ప్రేమ్ కుమార్, సీతారామిరెడ్డి, సింగ్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ, ఎస్ఐ, ముసుగులో నిందితులు

వ్యభిచార నిర్వాహకులు, విటుల అరెస్ట్

ప్రజాశక్తి - తెనాలి రూరల్

వ్యభిచార గృహాల నిర్వహణపై వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేసి నిర్వాహకులను, విటులను అదుపులోకి తీసుకున్నారు. పట్టణ త్రీ టౌన్ సిఐ ఎస్.రమేష్ బాబు శనివారం వెల్లడించిన వివరాల ప్రకారం శుక్రవారం విశ్వసనీయ సమాచారంతో సిబ్బందితో కలిసి పాండురంగ పేట కాలారి హాస్పటల్ సమీపంలో ఓ ఇంటిపై దాడి చేశారు. నిర్వాహకులైన ఇద్దరు మహిళలను, వ్యభిచారిస్తున్న మహిళను, విటుడుని అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఎస్ఐ ప్రకాశరావు చెంచుపేట ఇంద్రనగర్ కాలనీలో ఓ ఇంటిపై దాడి చేసి, వ్యభిచారం గఅహ నిర్వాహకులు ముగ్గురు, వ్యభిచరిస్తున్న విటుని, మహిళను అదుపులోకి తీసుకున్నారు. రెండు ఘటనల్లో రూ.3వేలు నగదు, కండోమ్స్ స్వాధీనం చేసుకుని, కేసులు నమోదు చేశారు. వ్యభిచరి స్తున్న విశాఖపట్నం కు చెందిన వి హెచ్ గ్లోరి, తాడేపల్లి కి చెందిన కె.శ్రావణి, రాజమండ్రికి చెందిన ఎ.జ్యోతి సురేఖను పునరావాసం నిమిత్తం కౌన్సిలింగ్ నిర్వహించి జెఎంజె స్వధార్ హోమ్‌కు తరలించారు. వ్యభిచార గృహ నిర్వాహకులు పి.విజయలక్ష్మి, షేక్ నగీనా, షేక్ గఫూర్, ఈమని దుర్గా రెడ్డి, పి.హిమబిందు, విటులు హెచ్ ప్రతాప్, దాస్ ప్రవీణ్ ను అరెస్టు చేసి కోర్టు కు హాజరు పరిచారు. దాడుల్లో సిఐ, ఎస్ఐతో పాటు కానిస్టేబుల్స్ మురళి, జయకర్, బాబురావు, కల్యాణి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నాదెండ్ల

విద్యుదా ఘాతంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కనపరు గ్రామంలో శనివారం చోటు చేసుకుందని నాదెండ్ల ఎస్సై పుల్లారావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కనపరు గ్రామానికి చెందిన మొగిలి రమేష్ 38 ఆయన భార్య విజయలక్ష్మి శుక్రవారం వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన అనంతరం ఫ్యాన్ స్విచ్ ఆన్ చేయగా కరెంట్ షాక్ తగిలి కిందపడ్డాడు. గమనించిన స్థానికులు చిలకలూరిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రమేష్ మఅతి చెందాడు. ఇద్దరు కుమారులు ఉన్నారు. నాదెండ్ల ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివిఐటియూలో ముగిసిన ఎన్.సి.సి వార్షిక శిక్షణా శిబిరం

శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలాజికల్ విశ్వవిద్యాలయంలో గత పదిరోజులుగా నిర్వహిస్తున్న 10ఏ బెటాలియన్ బాలికల వార్షిక శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది. వివిధ విద్యాసంస్థలకు చెందిన 426 మంది క్యాడెట్లు ఈ శిబిరంలో పాల్గని దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వలక్షణాలను పెంపొందించు కున్నారనీ తొలిసారిగా ఏర్పాటుచేసిన సాహస విన్యాస పోటీలలో విద్యార్థులు ప్రదర్శించిన స్ఫూర్తి ప్రసంసనీయమని బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎస్.ఏ.ఎస్ సుదర్శన్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరం నందు కెడెట్లకు వ్యాయామం, సరుగు, యోగా, కవాతు ఆయుదాలపై అవగాహన, ఫైర్ ఫైటింగ్, సి.పి.ఆర్, మ్యాప్ రీడింగ్, త్రివిధ దళాలకు సంభందించిన అంశాలపై శిక్షణను అందించారు. రోప్వే కొండలు ఎక్కడం వంటి సాహసకృత్యాలతో పాటు వాలిబాల్, ఖోఖో వంటి ఆటలలో పోటీలు నిర్వహించి పురస్కారాలు అందించారు. ముగింపు వేడుకలలో భాగంగా క్యాడెట్లు నిర్వహించిన సాంస్కఅతిక కార్యక్రమాలు, దేశ భక్తిగీతాలకు ప్రదర్శించిన నఅత్యాలు అలరించాయి.ఈ కార్యక్రమములో బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎన్.వీ.ఎన్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి మేజర్ అవినాష్ సట్వాల్, వివిఐటి ఎన్.సి.సి ఆఫీసర్ డాక్టర్ ఎ. శ్రీవాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం గోపాళంవారిపాలెం గ్రామానికి చెందిన కొప్పుల ఆనందరావు S/o ఫెడ్రిక్ గారికి సంబంధించిన ఒరిజినల్ పొలం దస్తావేజులు నెం.7754/2019 గోపాళంవారిపాలెం గ్రామంనుండి చిలకలూరిపేటకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గంమధ్యలో ఎక్కడో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

96665 83914

CHANGE OF SUR NAME

I, AKARAMSETTY SURI S/o. VENKATA SWAMI AKARAMSETTY (old sur name) R/D.No 20-4-8/1, Ila Bazar, Narasaraopet, Palnadu District, AP-522601.

My Passport bearing No. M3788724 I, have changed my sur name **SURI AKRAMSETTY S/o VENKATA SWAMI AKRAMSETTY** (New Name) Hereafter my sur name is known as **SURI AKRAMSETTY** (New sur name)

బహిరంగ ప్రకటన

సత్తెనపల్లి అప్పారావు తండ్రి పెద్ద చంద్రయ్య అను నేను జనులరకు తెలియ చేయునది. నా యొక్క ఖాళీ స్థలంకు సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 16635/2024 అనే డాక్యుమెంటుని అమిన్‌సాహెబ్ పాలెం గ్రామము నుండి నా మోటార్ సైకిల్‌పై 03.05.2025వ తేదీన తీసుకొని చిలకలూరిపేటలోని నరసరావుపేట సెంటర్ వద్దకు వచ్చి ఫోటో స్టాట్ నిమ్మి త్తం వచ్చి చూసుకొనగా కనిపించలేదు. ఆ డాక్యుమెంట్ మార్గ మధ్యలో ఎక్కడో పడి పోయినది. ఎంత వెతికినను కనిపించ లేదు. పై డాక్యుమెంటు ఎవరికైనను దొరికినచో 9493243746 అను నెంబర్‌కు ఫోన్ చేసి ఇవ్వగలరు. లేదా నాదెండ్ల మండలం అమీన్ సాహెబ్ పాలెం గ్రామాల్లోని మా ఇంటికి తీసుకుని వచ్చి ఇవ్వగలరు. ఈ డాక్యుమెంటు నేను గతంలో ఎవరికిని ప్రైవేటు గా హామీ పెట్టడం గాని, తాకట్టు పెట్టడం కానీ, బ్యాంకు లోన్ నిమిత్తము తాకట్టు పెట్టడం కానీ, ఇతరులు బ్యాంకులోన్ తీసు కుంటే హామీ సంతకాలు పెట్టడం కానీ, ఇతరత్రా వ్యవహారాలు ఏమి చేసి ఉండలేదు. ఇది నా సమ్మతి...

నా యొక్క అడ్రస్సు:-
సత్తెనపల్లి అప్పారావు
తండ్రి సత్తెనపల్లి పెద్ద చంద్రయ్య,
డోర్ నెం. 3-109, అమీన్ సాహెబ్ పాలెం,
నాదెండ్ల మండలం, పల్నాడు జిల్లా.

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండలోని తన కార్యాలయంలో శనివారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గం పరిధిలోని 63 మంది లబ్ధిదారులకు రూ.58,11,530 విలువైన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి అడిగిన ప్రతీ ఒక్కరికీ లేదనకుండా సాయం చెస్తున్నామన్నారు. అడిగిందే తడవుగా అవసరంలో ప్రతిఒక్కరికీ పారదర్శకంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సీఎం చంద్రబాబు ఆర్థిక సాయం అందిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న ఎంతోమందికి సాయం అందజేశామని, తాజాగా అత్యవసర చికిత్స చేయించుకోవడానికి వీలుగా ముందస్తుగా నలుగురికి రూ.14 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ)ని, 59 మంది లబ్ధిదారులకు రూ.43.61 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులుప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

కాల్వ మరమ్మతులు ద్వారా చివరి భూములకు సాగు నీరు

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలోని తంగేడుమల్లి మేజర్ కాలువ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ మేజర్ కాలువలను అభివృద్ధి చేయడం ద్వారా చివరి భూములకు సాగునీరు సమర్థవంతంగా అందుతుందని అన్నారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనికి నిదర్శనమే మేజర్ పంట కాల్వలను ఆధునీకరించడం అన్నారు. గత ప్రభుత్వం పాలనలో పంట కాల్వలు మరమ్మతులు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. కాలువల ఆధునీకరణ పనుల వలన రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని కాలువలలో పూడికతీత, తుమ్మ, ఇతర చెట్లను పిచ్చి మొక్కలను తొలగించడం, రిటైనింగ్ వాల్స్‌ను పునరుద్ధరీకరించే పనులను చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కిడ్నీ వ్యాధులపై ఆరోగ్య సభ

ప్రజాశక్తి-గుంటూరు

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో నేడు ఉదయం 11 గంటలకు అరండల్‌పేట 15/1, కుబేరా టవర్స్‌లోని సంస్థ కార్యాలయంలో కిడ్నీ సంబంధిత వ్యాధులపై ఆరోగ్య సభ నిర్వహిస్తున్నట్లు అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ఫణిశ్రీ ఆలపర్తి, డాక్టర్ డిఎల్‌పి సాయి కుమార్ ప్రధాన వక్తలుగా పాల్గొంటారన్నారు. కిడ్నీ ఫెయిల్యూర్, డయాలసిస్, ఉబ్బు కామెర్లు, కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్, కిడ్నీ ఇన్ఫెక్షన్, రాళ్లు, షుగర్ వ్యాధి వల్ల, రక్తపోటు వల్ల వచ్చే కిడ్నీ వ్యాధులు తదితర నెఫ్రాలజీ సమస్యల గురించి అవగాహన కల్పిస్తారన్నారు. కావున ఆరోగ్యాభిలాషులందరూ ఈ సభకు హాజరు కావాలని సూచించారు.

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ఆంజనేయులు నాయక్

20న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కార్మిక లోకానికి పిలుపు

కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న ఆంజనేయులు నాయక్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు వివిధ రాష్ట్రాల సంబంధించిన కార్మిక సంఘాలు ఏకమై 11 ఏళ్ల మోడీ పాలనలో అవలంభించిన కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆయా విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20వ తేదిన దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయులు నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లా డుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమైన చర్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించేందుకు తీసుకు వచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు రద్దయి కోడ్‌లు అమల్లోకి వస్తే కార్పొరేట్ సంస్థల పెట్టుబడిదారుల దయా దక్షిణ్యాలకు లోబడి కార్మికులు ఉద్యోగులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. వీటితో పాటు అసంఘటిత రంగ కార్మికులకు, ఉపాధి హామీ కూలీలకు, రైతులకు, కౌలు రైతులకు, గ్రామీణ కూలీలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సార్వత్రిక సమ్మె జయప్రదం చేసేందుకు సన్నాహకంగా ఈనెల 17న పల్నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో నిర్వహించనున్న ద్విచక్ర వాహన ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో ప్రచురించిన సమ్మె కరపత్రాన్ని కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిలార్ మసూద్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అమరారపు సాల్మన్, వీరకుమార్, పిట్టా ఏసు, జీవ రత్నం, మల్లయ్య, యోహాన్, అమరారపు మార్తమ్మ, నరసింహారావు పాల్గొన్నారు.

52వ రోజుకు మున్సిపల్ పారిశుధ్య కార్మికుల నిరవధిక సమ్మె

ప్రభుత్వం అధికారులు దిగి రాకుంటే ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధం మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పని చేసిన అన్ని దినాలకు వేతనాలు ఇవ్వకపోవడంతో ఆరేళ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్నామని ఇదేమని ప్రశ్నిస్తే విధుల్లోకి రావొద్దని చెప్పడం ఏ మాత్రం తగదని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే భిక్షాటన చేసి, మోకాళ్లపై నిలబడి, కళ్ళకు గంతలు కట్టుకుని, జాతిపిత విగ్రహం చుట్టూ ప్రదక్షిణలు పలు రూపాలలో నిరసన తెలిపిన కార్మికులు శనివారం 52 రోజుకు చేరుకున్న నేపథ్యంలో అధికారులు ప్రజాప్రతి నిధులు తమ మొర ఆలకించాలని కోరుతూ రోడ్డుపై పొర్లు దండాలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు సిలార్ మసూద్ మాట్లాడుతూ శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని తాము పని చేసిన అన్ని రోజులకు వేతనాలు ఇవ్వాలని కార్మికులు అడగడంలో తప్పేంటని అధికారులను నిలదీశారు. ఆరేళ్లుగా పని చేస్తున్న కార్మికులు విపత్కర కరోనా సమయంలో కూడా

పొర్లు దండాలు పెట్టి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

పని చేశారని వీరి పేర్లు ఆప్కాస్‌లో నమోదయి ఉన్నప్పటికీ మిగతా కార్మికులతో సక్రమంగా వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని మండిపడ్డారు. తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకొని రూ 21 వేలు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని అవసరమైతే ఉద్యమాన్ని ఉధతం చేసి ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమవుతామన్నారు.

రైల్వే స్టేషన్, బస్టాండుల్లో బాంబు స్క్వాడ్ తనిఖీలు

ఆర్టీసీ బస్టాండ్‌లో తనిఖీలో బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రైల్వే స్టేషన్, బస్టాండు, ప్రభుత్వ ఆసుపత్రిల్లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. భారత పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో సత్తెనపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో శనివారం తనిఖీ చేశారు. ముష్కరులు జనసంచారం ఉన్న ప్రాంతాల్లో బాంబుదాడులు పాల్పడే అవకాశం ఉందని కేంద్ర నిఘా వర్గాలు రాష్ట్రలను హెచ్చరించారు. ఈ క్రమంలో పల్నాడు జిల్లాలో పోలీసులు అప్రమత్తమయ్యారు. పల్నాడు ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాలోని నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ బందాలు రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్‌లో విస్తృతంగా తనిఖీలు చేసారు. క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితులను ప్రశ్నించారు. అనుమానాస్పదంగా సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న రవితేజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

ప్రజాశక్తి - మాచర్ల

రవితేజ హాస్పిటల్ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుందని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. పట్టణంలో రవితేజ హాస్పిటల్ స్థాపించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భం గా శనివారం డాక్టర్ సుష్మిత, డాక్టర్ శ్రీకాంత్‌ని యాగంటి సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబ నుంచి వచ్చి ఉన్నతమైన చదువులు చదివినా డాక్టర్స్ సుస్మిత శ్రీకాంత్ పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలని వెనుక బడిన మాచర్ల ప్రాంతాన్ని ఆధునికి వైద్యసేవలు అందించాలని రవితేజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించి అతి తక్కువ సమయంలో ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు పొందారన్నారు. ఎన్టీఆర్

డాక్టర్లను సన్మానిస్తున్న యాగంటి తదితరులు

ఆరోగ్య శ్రీ పథకం కూడా రవితేజ హాస్పిటల్‌కు తొందరలో (30 నుంచి 45 రోజుల్లో) అందుబాటులో వస్తుందని, మన ప్రాంత ప్రజలందరూ ఉపయోగించుకోవాలని యాగంటి మల్లికార్జున కోరారు. కార్యక్రమంలో గాడిపర్తి శ్రీనివాస రావు, మాగులూరి శ్రీను పాల్గొన్నారు.

మాజీ మంత్రి విడదల రజనీపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

వైసీపీ మాజీ మంత్రి విడదల రజనీ పై పోలీసులు చేసిన దాడిని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగ అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు మండలంలోని మానుకొండ వారి పాలెం గ్రామంలో వైసీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన విడుదల రజనీపై పోలీసులు దాడి చేయడం, ఆమె ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని తెలిపారు. పోలీసులు ప్రజలకు వారధిగా పనిచేయకుండా కేవలం కూటమి ప్రభుత్వ తొత్తులుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఏ కేసు మీద తన అనుచరుడిని అరెస్టు చేస్తున్నారో చెప్పకుండా విడుదల రజినిపై పోలీసులు వ్యవహరించిన తీరుదారుణమని తెలిపారు. మాజీ మంత్రి, మహిళా అని చూడకుండా రజనీని స్థానిక సీఐ పక్కకి తోసేయడం సిగ్గుచేటు అన్నారు. చట్ట పరిధిలో ఎవరైనా, ఎంతటి వారైనా పనిచేయకపోతే రాబోవు రోజుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. పోలీస్ యంత్రాంగం ఏ విధంగా పనిచేస్తుందో చెప్పడానికి విడుదల రజినిపై జరిగిన దాడి ఒక నిదర్శనమని ఆయన చెప్పుకొచ్చారు. ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించారో భవిష్యత్తులో శిక్ష తప్పదని డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు.

నియోజకవర్గ స్థాయి అధికారుల సమావేశం

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో జరిగిన నియోజకవర్గ స్థాయి అధికారుల సమావేశం నందు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయలును ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన వైద్య మిత్ర కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి రాష్ట్రంలోని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్యమిత్రాల సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. ఈ పథకంలో 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నామని మాకు అతి తక్కువ వేతనం ఇస్తున్నారని మాకు ఎటువంటి సంక్షేమ పథకాలు రావడం లేదని తల్లికి వందనం రేషన్ కార్డులు అప్లై చేసుకోవాలి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఉన్నదని అప్లై చేసుకోవడానికి గ్రామ సచివాలయం వెబ్సైట్‌లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తుండడంతో మాకు ఎటువంటి సంక్షేమ పథకాలు రావడంలేదని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రూ. 25 వేల లోపు జీతం అన్న ప్రతి ఉద్యోగికి సంక్షేమ పథకాలు ఇస్తామన్న హామీని నెరవేర్చాలన్నారు. స్పందించిన ఎంపీ ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ గ్రూప్ ఆఫ్ మినిస్ట్రీ మంత్రులతో మాట్లాడారు. తరువాత చీఫ్ వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కూడా ఔట్సోర్సింగ్ ఉద్యోగు సమస్యల గురించి ఎంపీ తెలియజేశారు. గౌరవ పార్లమెంట్ సభ్యులు ఆర్థిక శాఖ మంత్రి కేశవ్‌కి వైద్యమిత్రాల సమస్యల వినతిపత్రాన్ని ఫోన్ ద్వారా వాట్సప్ చేసి తప్పకుండా న్యాయం చేస్తామని వైద్యమిత్ర కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు హామీ ఇచ్చారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దీపం-2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ కేటాయింపులో ఏదైనా సాంకేతిక పరమైన సమస్య తలఎత్తితే జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9392025553 లేదా కంట్రోల్ రూమ్‌లో సంప్రదించాలని అధికారులు తెలిపారు. నరసరావుపేటలోని జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో రోజు ఉదయం 10:30 నుంచి 5:00 లోపు వినియోగదారుడు ఫోను ద్వారా లేదా కార్యాలయంలో అధికారులను నేరుగా కలిసే అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తుందన్నారు. ఏప్రిల్ జూలై నెలల మధ్య ఒకసారి, ఆగస్టు, నవంబర్ నెల మధ్య రెండోసారి, డిసెంబర్ మార్చి నెలల మధ్య మూడోసారి గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఆధార్ కార్డ్, బియ్యం కార్డు, రేషన్, గ్యాస్, ఆధార్‌కార్డు బ్యాంకు ఖాతాలతో అనుసంధానమై ఉండాలన్నారు. అర్హులైన వారు తమ మొబైల్ ఫోన్ ద్వారా గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్న సమయంలో నిర్ణయించిన ధరను చెల్లించిన 24 గంటల్లోపు ప్రభుత్వం వారి ఖాతాలలో ఆ నగదు జమ చేస్తారన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- కార్మిక, కర్షక సంఘాల పిలుపు
- సమ్మె జయప్రదానికై ప్రాతూరులో సన్నాహక సమావేశం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కార్మికులు పోరాడే సాధించుకున్న కార్మిక చట్టాలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కనీస వేతనం 26000 అమలు చేయాలని కోరుతూ, ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త మైన జయప్రదం చేయాలని కోరుతూ, ఏపీ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు ముసునూరు సుహాస్ అధ్యక్షతన ఎంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామంలోని సిపిఎం కార్యాలయం వద్ద కార్మిక కర్షక సంఘాల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం శనివారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల పొట్ట కొట్టే విధంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు. వ్యవసాయ రంగాన్ని నెరవేరం చేసే విధంగా దేశవ్యాప్తంగా రైతాంగాన్ని ఇబ్బందులు పాలు చేసే విధంగా మూడు నల్ల చట్టాలను బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఒకవైపున ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ చట్టాలు చేయడం దుర్మార్గమన్నారు. కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20న జరుగు సమ్మెలో కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. సిఐటియు తాడేపల్లి మండలం నాయకులు పల్లె కఅష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్ట ప్రకారం 26 వేల రూపాయలను కార్మికులకు వర్తింప చేయకుండా ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా, కార్మికులకు భద్రత కల్పించకుండా కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలను అన్ని వర్గాల కార్మిక, కర్షక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని ఆయన అన్నారు. కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచిపెడుతున్న బిజెపి ప్రభుత్వ విధానాలను పోరాటాల ద్వారానే తిప్పి కొట్టాలన్నారు. ఏఐటీయూసీ తాడేపల్లి ప్రాంత ఏరియా నాయకులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో కార్మికులతో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సును అమలు చేయకుండా రైతు వ్యతిరేక చట్టాలు తీసుకు రావడం యావత్తు రైతాంగం వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కార్మికుల పోరాడే సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, కాషాయీకరణ ప్రైవేటీకరణ పేరుతో కార్మికులను రైతులను ఇబ్బందులు పెట్టే కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న, ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అమ్మిశెట్టి రంగారావు, సిఐటియు నాయకులు నాగ పోగు విజయరాజు, చొక్కా మరియదాసు, పుల్లగూర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు

అగ్ని ప్రమాదంలో రైతు మృతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మొక్కజొన్న పంటను కాపాడుకునే ప్రయత్నంలో అగ్ని మంటలలో చిక్కుకొని తీవ్రంగా గాయాల పాలై నా రైతు తాడిబోయిన నరసింహారావు (62) గుంటూరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మఅతి చెందారు. స్థానిక హౌసింగ్ కాలనీ సమీపంలో గురువారం ఒక రైతు మొక్కజొన్న దంటు తగలబెట్టేందుకు చేనులో నిప్పు పెట్టగా అది గాలి దుమారానికి వేగంగా వ్యాపించి చేలలో మొక్కజన్న పంటను కూడా తగులు పెట్టినది. ఈ క్రమంలో దుగ్గిరాల గ్రామానికి చెందిన రైతు పంటను కాపాడుకునేందుకు ప్రయత్నించగా మంటల్లో చిక్కుకొని గాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందారు.

పద్మావతి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి, వెంకట్రావును పరామర్శిస్తున్న మంత్రి మనోహర్

మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భార్య మృతి

ప్రజాశక్తి - తెనాలి

మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ పెండ్యాల వెంకటరావు సతీమణి పద్మావతి (70) శుక్రవారం రాత్రి మృతి చెందారు. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడు తున్నారు. చికిత్స పొందుతూ స్థానిక స్వగఅహంలోనే ఆమె మృతి చెందింది. గత టిడిపి హయాంలో వెంకటరావు మున్సిపల్ చైర్ పర్సన్‌గా పని చేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం వెంకట్రావు నివాసానికి వెళ్లి పద్మావతి మఅతదేహానికి నివాళు లర్పించి, వెంకటరావు, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కఅష్ణా గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూడా పద్మావతి మృతదేహానికి నివాళులర్పించారు. వెంకటరావును పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వారి వెంట పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

పుస్తకాలు, బ్యాగ్‌లు అందచేస్తున్న ఏఎస్‌పి హనుమంతు

అనాధలను ఆదుకోవడం సామాజిక బాధ్యత

- అడిషనల్ ఎస్పీ ఎ.హనుమంతు

ప్రజాశక్తి-గుంటూరు

సమాజంలో నిరాదరణకు గురైన వఅద్ధులను, అనాధ బాలబాలికలను ఆదుకోవడం సామాజిక బాధ్యతగా ఉండాలని గుంటూరు అడిషనల్ డిఎస్పి ఎ.హనుమంతు అన్నారు. రిలయబుల్ ట్రస్టు హైదరాబాద్ వారిచే స్థానిక రవీంద్రనగర్, మాతృశ్రీ చిల్డ్రన్స్ హోమ్, శ్రీనగర్లోని మాతృశ్రీ ఓల్డేజ్ హోమ్‌లో మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులతో పాటు పెన్నులు, పుస్తకాలు, బ్యాగ్‌లు, చీరలు, దుప్పట్లు, పెద్ద ఎత్తున అందజేశారు. ట్రస్ట్ నిర్వాహకులు రవి మాట్లాడుతూ తమకు వచ్చిన ఆదాయంలో కొంత మొత్తాన్ని పేద ప్రజలకు, నిరాదరణకు గురైన వారికి అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మాతృశ్రీ వృద్ధుల, చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో వృద్ధుల, చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు నడింపల్లి శైలజ విజయప్రసాద్, జీవన్ కాంత్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు రూ.26వేలు వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతన చట్ట ప్రకారం 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను శనివారం ఉదయం కలిసి మే 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ తాడేపల్లి మండలంలోని వివిధ గ్రామాలు మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం అయినప్పటికీ పారిశుద్ధ్య కార్మికులకు పని భారం పెరిగింది కానీ, కనీస వేతన చట్ట ప్రకారం 26 వేల రూపాయలను కార్మికులకు చెల్లించడం లేదని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో మున్సిపల్ అధికారులు వెట్టి చాకిరి చేయిస్తూ, కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆయన విమర్శించారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ పరిపాలన చేస్తున్న ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయడం లేదని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వాన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను మార్చి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని అన్నారు. కార్మికుల మెడ కు ఉరితాళ్ళుగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాల అమలును ఆపాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయొద్దని దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20 జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు ఉషారాణి, జయంతి, సుధాకర్, ఏపేష్, రవి తదితర కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లెకృష్ణ

మురళీనాయక్‌కు అవగాహన సంస్థ నివాళి

ప్రజాశక్తి - గుంటూరు

పాకిస్థాన్‌తో పోరాడే క్రమంలో తెలుగుబిడ్డ మురళీనాయక్ ప్రాణాలు కోల్పోవటం విషాదమని, ఆ వీరసైనికుడి త్యాగాన్ని భారతజాతి ఎన్నటికీ మరిచిపోదని అవగాహన సభ్యులు అన్నారు. శనివారం అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో మురళీనాయక్ చిత్రపటానికి అవగాహన సభ్యులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ 25 ఏళ్ల వయసులో మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన మురళీనాయక్ చూపిన ధైర్యసాహసాలు దేశమంతా గుర్తుంచుకుంటుందన్నారు. విశ్రాంత ఇంజినీర్ ఎన్.సదాశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం మాటలతో కాకుండా చేతలతో మురళీనాయక్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అవగాహన సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బి.అశోక్, సభ్యులు రాజశేఖర్, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుడిసె నాగరాజు వర్ధంతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలం తుమ్మపూడి గ్రామంలో కామ్రేడ్ గుడిసె నాగరాజు మూడో వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శిజెట్టి బాలరాజు మాట్లాడుతూ నాగరాజు గారు ఎస్ఎఫ్ఐలో డివైఎఫ్ఐలో, పనిచేస్తూ భారత సైనికుడిగా చేరి అక్కడ దేశానికి సేవలు అందిస్తూ సెలవుల సమయంలో గ్రామానికి వచ్చిన సందర్భంగా ప్రజా సమస్యల పై జరిగే,కార్యక్రమాల్లో పాల్గనేవాడని చెప్పారు. ఆ విధంగా ప్రజానాట్యమండలినాటక రంగాల్లో కీలకంగా పని చేశారు. పది వివరణ చేసిన తర్వాత పార్టీకి పూర్తికాలంగా పనిచేశారు గ్రామంలో యువకులకు ఉద్యోగ సమాచారం మెలుకువలు క్రీడారంగంలో తను అనుభవాన్ని గ్రామ యువకులతో పంచుకునేవారు చనిపోయే వరకు ప్రజా సేవకే అంకితమై పనిచేశారని చెప్పారు. పార్టీ మహాసభలు బహిరంగ సభలో ర్యాలీలో పేద జండా భుజాలు వేసుకొని ర్యాలీలో పాల్గన్నారు అని చెప్పారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి బి .చిరంజీవి, జి.కార్తీక్, ఎం.నాగమల్లేశ్వరరావు, డి.బాలరాజు, కె.శ్రీనివాస రావు. బి.గోపయ్య, బి.వెంకటప్పయ్య, కె.స్టాలిన్, బి.నాగరాజు, కె.ఆదాము పాల్గొన్నారు.

20న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధానిలోని మందడంలో శనివారం పని విరామ సమయంలో లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని కోరుతూ పారిశుద్ధ్య కార్మికులు నిరసన తెలిపారు. నిరసనలో పాల్గొన్న సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు రవి మాట్లాడుతూ, లేబర్ కోడ్‌ల ను రద్దు చేయాలని కోరుతూ మే 20 న జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్మిక వర్గాన్ని అణిచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను ఉపసంహరించు కోవాలన్నారు. కార్మిక వర్గం ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను కాలరాచేందుకు ప్రయత్నిస్తే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు.లేబర్ కోడ్ లు అమల్లోకి వస్తే 1936 వేతనాల చెల్లింపు చట్టం, 1948 కనీస వేతనాలు చట్టం, 1965 బోనస్ చెల్లింపు చట్టం, 1961 సమాన పనికి సమాన వేతన చట్టం రద్దవుతాయనిచ దీనివల్ల కార్మికులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని రవి ఆందోళన వ్యక్తం చేశారు.ఇవే కాకుండా సామాజిక భద్రత చట్టాలన్నీ రద్దు అవుతాయని అన్నారు. పాలకుల కార్పొరేట్ల అనుకూల విధానాల వల్ల కార్మికుల జీవితాలు, వారి ఉపాధి దుర్భర పరిస్థితిలోకి నెట్టబడిందని అన్నారు.పేదరికం, ఆకలి, పోషకాహారలోపం, నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారతారని వారి హక్కులు, ప్రయోజనాలను ఈ కోడ్‌లు హరిస్తాయని, పని గంటలు, కనీస వేతనాలు, సామాజిక భద్రత, కార్మిక సంఘాల ఏర్పాటు గుర్తింపు, బేరసారాలు, సమ్మె హక్కుతో సహా ఆందోళన, పోరాటాలు కలిగి ఉన్న హక్కులను లేబర్ కోడ్స్ మింగేస్తాయని అన్నారు. లేబర్ కోడ్ ల రద్దు కోసం,17 అంశాల చార్టర్ ఆఫ్ డిమాండ్ ల సాధన కోసం మే 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని రవి కోరారు. కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు పి.రత్నకుమారి, మార్తమ్మ, అరుణ, భూలక్ష్మి, రమాదేవి, ఆనంద కుమారి తదితరులు పాల్గొన్నారు.

మందడంలో నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

విరాళం అందజేస్తున్న పుల్లారావు దంపతులు

కళాశాల అభివృద్ధికి రూ. లక్ష విరాళం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

డిఆర్ఎన్ ఎస్‌సివి ఎస్ డిగ్రీ కళాశాల నాన్ టీచింగ్ రిటైర్డ్ ఉద్యోగి కాకుమాను పుల్లారావు, వెంకట నరసమ్మ దంపతులు కళాశాల అభివృద్ధికి శనివారం రూ. లక్ష విరాళాన్ని ఇచ్చారు. ఈ భూవిరాళాన్ని తన నివాసంలోనే శ్రీ చిలకలూరిపేట విద్య సంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావుకి, కార్యదర్శి మైలవరపు శివానంద కుమార్‌కి అందజేశారు. ఈ సందర్భంగా తేళ్ల సుబ్బారావు మాట్లాడుతూ 40 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిం చిన దంపతులు కళాశాలకు రూ. లక్ష విరాళం అందించటం వారికి కళాశాల మీద ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో వారి కుమారులు బి సి సంఘం అధ్యక్షులు కాకుమాను రమేష్, సీనియర్ పాత్రికేయులు కాకుమాను వెంకట్ పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నా

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మహిళ ఆర్థిక స్వావలంబన సాధికారతకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం నందిగామ ఐటీసీ సంపద తయారీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కుట్టు శిక్షణ ఉపయోగ పడుతుందని చెప్పారు. కుట్టు శిక్షణ అనంతరం మహిళకు కుట్టు మిషన్లు అందించేస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు, టిడిపి నాయకులు ఆళ్ళ సాంబయ్య గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

వాహనదారులతో ఆట్లాడుతున్న ఎస్ఐ వెంకటరమణ

రోడ్లపై వాహనాలు నిలిపితే కేసులు నమోదు : ఎస్ఐ

ప్రజాశక్తి - మాచర్ల

రోడ్లపై ఇష్టానుసారం వాహనాలు నిలిపి, ట్రాఫిక్‌కు అంతరాయం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్ఐ వెంకటరమణ హెచ్చంచారు. శనివారం ఎస్ఐ వెంకటరమణ పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుండి రింగ్ రోడ్డు వరకు ఎక్కడ రద్దీ ఎక్కువ వుంది, ట్రాఫిక్‌కు ఎక్కడ అంతరాయం కలుగుతుందో పరిశీలించారు. మెయిన్‌రోడ్డుకు ఇరువైపులా రోడ్ల నిలిపిన వాహనదారులను హెచ్చరించారు. వ్యాపారస్థులు పిలిచి వ్యాపార సముదాయాలు ఎదుట ఎవరూ వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలని చెప్పారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీస్ వారు చేసే సూచనలు వాహనదారులు పాటించాలని, నిబంధనలు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పట్టణ ప్రజలు పోలీస్ వారికి సహకరించాలని ఎస్ఐ వెంకటరమణ కోరారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే 'కన్నా'

అమర జవాన్‌కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కన్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో రూ.కోటి ముప్పై లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం శంఖుస్థాపన చేశారు. సత్తెనపల్లి పట్టణం లోని 9వ వార్డు గుంటూరు రోడ్డు నుండి జడ్జి బంగ్లా వరకు రూ.37లక్షలతో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు, అన్నా క్యాంటీన్ నుండి జగజ్జీవన్ రావు విగ్రహం వరకు 19లక్షల డెబ్బై వేల రూపాయలతో సీసీ రోడ్డు ప్లాట్ ఫామ్, గవర్నమెంట్ హాస్పటల్ నుండి మీసేవ సెంటర్ వరకు రూ.29 లక్షలతో నిర్మించనున్న బిటీ రోడ్డు, తారకరామాసాగర్ వాకింగ్ ట్రాక్ రూ.16 లక్షల 40 వేలతో అభివృద్ధి, 26వ వార్డులో శివాలయం వెనుక రూ.11 లక్షల 20వేలతో సీసీ డ్రైన్స్, 19వ వార్డులో రూ.17 లక్షల 50 వేలతో కల్వర్టు బ్రిడ్జికు భూమి పూజ చేశారు.

అమర జవాన్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

భారత దేశానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. భారత పాకిస్తాన్ యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో మురళి నాయక్ మృతి చెందటం భాధకరమని అమర జవాన్ కుటుంబానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణలో వీరమరణం పొందిన అమర్ జవాను మురళీ నాయక్‌కు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ నివాళులర్పించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో.అమర జువాన్ చిత్ర పటానికి పూల మాల లు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యెలినేడి రామస్వామి, 7వవార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, బలిజేపల్లి సురేష్,,పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

అన్ని హామీలు అమలు చేస్తాం

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

కెఎం అగ్రహారం గ్రామంలో పల్లెనిద్ర

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట మండలంలోని కెఎం అగ్రహారం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పల్లెనిద్రలో పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కొన్ని సమస్యలపై అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లెనిద్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం గ్రామంలో రాత్రి బస చేశారు.

వృద్ధులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

కూటమి ప్రభుత్వం నవీన్ కుటుంబాన్ని ఆదుకోవాలి

డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్

మాట్లాడుతున్న డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సైప్రెస్ దేశంలో కారు ప్రమాదంలో మృతి చెందిన గురజాల పట్టణానికి చెందిన నల్ల నవీన్ పార్థివ దేహాన్ని ఇండియాకు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొని ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైద్యుల విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ కోరారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు గురజాల పట్టణానికి చెందిన నల్ల పేరయ్య కుమారుడు నల్ల నవీన్ సైప్రెస్ దేశానికి ఉన్నత చదువులు నిమిత్తం వెళ్ళాడు. అక్కడ పార్ట్ టైం జాబ్ చేసుకుంటూ చదువుకుంటున్నాడని సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన నవీను ఎంతో కష్టపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నాడు. 18 నెలలు నుంచి ఈ ప్రాంతంలో పార్ట్ టైం జాబ్ చేసుకుంటూ చదువుకుంటున్నాడు. ఇటువంటి రైతు కుటుంబానికి చెందిన విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని తెలిపారు. దురదృష్టవశాత్తు కారు ప్రమాదంలో నవీన్ మృతి చెందారు. ఉన్నత విద్య చదివే విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు. తమ కుమారుడు మృతి చెందిన వార్త విన్న తల్లిదండ్రులు బంధువులు శోకసముద్రంలో మునిగారు. నవీన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.

కృష్ణానది తీరాన వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి

రేపు అనుపులో రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం అనుపులో పవిత్ర కృష్ణానది తీరాన కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి కల్యాణం రేపు ఘనంగా నిర్వహించేందుకు పురావస్తుశాఖ అధికారులు, ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.భక్తులు ఉదయాన్నే కష్ణా నదిలో స్నానం ఆచరించి శ్రీ రంగ నాథస్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతి ఏటా వైశాఖ శుద్ధ 22పౌర్ణమి నాడు అంగరంగ వైభవంగా జరిగే ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు పల్నాడు ప్రాంతం నుండే కాక రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తారు.

రేపు అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం

పర్యాటక ప్రాంతమైన అనుపులో వేంచేసి యున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ రంగనాథస్వామి వారి కల్యాణ మహోత్సవం రేపు ఉదయం 9:55 నిమిషాలకు అంగ రంగ వైభవంగా నిర్వహించనున్నారు.కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం స్వామి వారి రథోత్సవం కన్నుల పండుగగా నిర్వహించనున్నారు.

శ్రీ రంగనాథ స్వామి ఆలయం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాదాసు భాను ప్రసాద్

మంచినీటి చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : లోక్‌సత్తా

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని ఎస్ఎంఎస్ షాది ఖానా వెనుక వైపున ఉన్న ఈనాడు ఉమర్ లేఔట్ నందు మంచినీటి చలివేంద్రం శనివారం ఏర్పాటు చేయడం అభినందనీయమని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర నాయకులు మాదాసు భాను ప్రసాద్ అన్నారు. గతంలో పాదాచారులు దాహం వేస్తే ఇళ్లల్లో మంచినీరు అడిగి తాగే వారని నేడు మారుతున్న పరిస్థితుల్లో అటువంటి అవకాశం లేకుండా పోయిందని అన్నారు. మంచినీటి చలివేంద్రాలు అందుబాటులో ఉండటంవల్ల ఎంతోమంది బయట ప్రాంతాల నుంచి వచ్చే వారికి, పరిసర ప్రాంతాలలో పనుల కోసం వచ్చిన వారికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో చిలక లూరి పేట లైసెన్సుడు ఇంజనీర్స్ అండ్ సర్వేయర్స్ అధ్యక్షులు డేవిడ్, ఉపాధ్యక్షులు శ్యామ్, శ్రీనివాస్, ఫిరోజ్, సా యి, ఈనాడు ఉమర్ కుటుంబ సభ్యులు, సాదిక్, బాజీ పాల్గొన్నారు.

టెర్రరిస్టుల గడ్డి దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న జనసేన

టెర్రరిస్టుల దాడికి నిరసనగా మానవహారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

టెర్రరిస్టుల దాడికి నిరసనగా స్థానిక ఎన్నార్టీ సెంటర్ నందు జాతీయ రహదారిపై జనసేన పార్టీ చిలకలూరిపేట సమన్వయకర్త తోట రాజా రమేష్ ఆధ్వర్యంలో శనివారం మానవహారం నిర్వహించారు. అనంతరం జనసైనికులు టెర్రరిస్టుల గడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రాజారమేష్ మాట్లాడుతూ 28 మంది అమాయకులను టెర్రరిస్టులు చంపడం దేశములోని ప్రతి ఒక్కరిని కలచి వేసిందన్నారు. మృతులకు నివా ళులర్పిస్తూ జోహార్లు పలికారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. పార్టీ నాయకులు షేక్ సుభాని, ఖాదర్‌బాషా, మునీర్‌హసన్, కూరపటి శివ శంకర్, లీలాకిషోర్, వీరమహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెదకూరపాడు

డాక్టర్ కె.ఎల్.రాజు

పెదకూరపాడులో ఈనెల 11వ తేదీ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించను నన్నట్లు యూనియన్ బ్యాంక్ విశ్రాంత జనరల్ మేనేజర్ డాక్టర్ కె ఎల్ రాజు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో శనివారం ఆయన మాట్లా డుతూ మదర్స్ డే సందర్భంగా కీర్తిశేషులు కొమరాబత్తిన రోజమ్మ (టీచర్),కార్యంశెట్టి జయరావుల జ్ఞాపకార్థం ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ సౌజన్యంతో స్థానిక ఆర్సిఎం ఎలిమెంటరీ పాఠశాల ప్రాంగణంలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం ఉంటుందన్నారు. కంటి శుక్లాలు ఉన్న వారిని గుర్తించి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని చెప్పారు. శిబిరానికి వచ్చే వారు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీ జిరాక్స్ కాపీలను తీసుకురావాలని కోరారు. కంటి ఆపరేషన్ అనంతరం 40 రోజుల తర్వాత ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తారని డాక్టర్ రాజు వివరించారు.

సాధారణ వ్యాధులు, దంత పరీక్షలు

సాధారణ వ్యాధులు, దంత పరీక్షలకు సంబంధించి ఇదే రోజు ఉచిత వైద్య శిబిరాలు కూడా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కేఎల్ రాజు తెలిపారు. ఈవైద్య శిబిరాలలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేస్తార న్నారు. ఈ అవకాశాన్ని పెదకూరపాడు పరిసర ప్రాంత, గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని వారు కోరారు. భోజన వసతిని కల్పించినట్లు ఆయన తెలిపారు.

రాజధాని ప్రాంతానికి దీటుగా మున్సిపల్ భవన నిర్మాణం

- పట్టణ ప్రజల అభిరుచికి అనుగుణంగా షాపింగ్ కాంప్లెక్స్
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - తెనాలి

తెనాలి ప్రజల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాజధాని ప్రాంతానికి ధీటుగా మునిసిపల్ భవన నిర్మాణం అత్యాధునిక హంగులతో చేపట్టబోతున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. పురపాలక సంఘ నూతన భవన నిర్మాణం పై శనివారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ఆర్కిటెక్ట్ నవీన్, మున్సిపల్ అధికారులతో సమావేశమయ్యారు. భవన నిర్మాణానికి రూపొందించిన వివిధ ప్లాన్లను

ఆర్కిటెక్ట్, అధికారులతో సమావేశమైన మంత్రి మనోహర్

పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు రూ 40 కోట్ల అంచనా వ్యయంతో పిపిపి విధానంలో భువన నిర్మాణం జరుగుతుందన్నారు. నూరేళ్ల చరిత్ర కలిగిన తెనాలి పురపాలక సంఘానికి శాశ్వత చిరునామాగా భవనం నిలుస్తుంది అన్నారు. నెలాఖరులోగా మున్సిపల్ కార్యాలయాన్ని తాత్కాలికంగా మహాత్మా గాంధీ మార్కెట్ కాంప్లెక్స్ లోని రెండు, మూడు అంతస్తుల లోకి తరలించనున్నట్లు చెప్పారు. సందర్శకులకు ఇబ్బంది లేకుండా కార్యాలయం వివిధ విభాగాలను మార్కెట్ కాంప్లెక్స్‌లోకి త్వరితగతిన తరలించాలని సూచించారు. అలాగే పట్టణంలో మార్కెట్ ప్రాంతం నుంచి చెంచుపేట వరకు భారీ వంతెన నిర్మించాలన్న ప్రతిపాదన మంత్రి మనోహర్ దృష్టిలో గతంలోనే ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో శానిటేషన్ పనులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక, కమిషనర్ బి శేషన్న, ఇన్‌చార్జి ఎంఈ ఎ.శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్, ఏసిపి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

13న ఛలో మంగళగిరి

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్‌లో హిరింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని, కమిషన్ సక్రమంగా నడిపించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన మంగళగిరి లోని రాష్ట్ర సమాచార కార్యాలయం వద్ద చలో ఆర్టీఐ కమిషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది నుంచి సిఐ సి.భాష నిరంకుశంగా వ్యవహరిస్తూ కేసులు పరిష్కారం చేయకుండా, ఎవరిని కలవకుండా, వెయిటింగ్ రూమ్ ఇవ్వకుండా, కనీసం బాత్ రూమ్ కూడా ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలను వేధిస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్,లోకాయుక్త కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

టేబుల్స్ వితరణ ఇస్తున్న డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి దంపతులు

దేవస్థానానికి స్టీల్ టేబుల్స్ వితరణ

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థాన అన్నప్రసాద వితరణ భవనమునకు భక్తులు కూర్చొని అన్నప్రసాదము స్వీకరించుటకు స్టీల్ టేబుల్స్ మరియు స్టూల్స్‌ని గుంటూరులోని పీపుల్స్ ట్రామా అండ్ ఎమార్జెన్సీ హాస్పిటల్ డాక్టర్ కేసరి వెంకటేశ్వరరెడ్డి వెంకట ప్రియాంక, వారి పిల్లలు జాహ్నవి, కౌషిక్‌లతో కలిసి అందజేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ టి. మల్లిఖార్జున రావు దంపతులు శనివారం దేవస్థానమునకు విచ్చేశి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద ఆశ్వీరవచనము అనంతరము జస్టిస్ టి. మల్లిఖార్జునరావు దంపతులకు శ్రీస్వామి వారి శేష వస్త్రముతో ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ సత్కరించారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - దుగ్గిరాల

యువతను సన్మార్గంలో పెట్టేందుకు క్రీడ స్ఫూర్తితో మంత్రి నారా లోకేష్ ఆటలను ప్రోత్సహిస్తున్నారని పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. దుగ్గిరాలలో శనివారం తారకరామా క్రికెట్ అసోసియేషన్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. గ్రామానికి చెందిన తెలుగు యువత ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన మురళి నాయక్‌కు సంతాప సూచకంగా కొంత సేపు మౌనాన్ని పాటించారు. ఈ పోటీలలో జిల్లా వ్యాప్తంగా 60 టీములు పాల్గొంటున్నాయన్నారు. మంగళగిరి యార్డ్ చైర్మన్‌గా నియమితులైన జవ్వాది కిరణ్ చంద్ టాస్ వేసి ఆటలను ప్రారంభించారు. మొదటి మ్యాచ్ లో ఫ్రెండ్స్ ఎలెవెన్ దుగ్గిరాల జెసి కాలేజ్ ఆఫ్ ల గుంటూరు పై 15 పరుగుల తేడాతో విజయం సాధించినది. రెండవ మ్యాచ్లో

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నందం అబద్దయ్య

11 స్ట్రైకర్స్ తెనాలి టీం కేకే యూత్ కొలన కొండపై గెలుపొందారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కేశంనేని శ్రీ అనిత వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు దుగ్గిరాల యార్డు చైర్మన్గా నియమితులైన ఉన్నం ఝాన్సీ సర్పంచ్ బాణావత్ ఖు షిబాయ్ మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీ కృష్ణ ప్రసాద్ బాణావత్ వెంకటేశ్వర నాయక్, గద్దె శ్రీనివాస్ పర్వతనేని హర్ష వల్లూరు నరసింహారావు నక్క చిరంజీవి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతోనే మంచి భవిష్యత్

నేతాజీ బాల విద్యాలయం ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. హరనాథ్

ప్రజాశక్తి- తాడేపల్లి

నాణ్యమైన విద్య ప్రాథమిక దశ నుండి పొందడం ద్వారానే విద్యార్థినీ విద్యార్థులు మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేయగలుగుతారని తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్ నేతాజీ బాలవిద్యాలయం ప్రధానోపాధ్యాయులు సిహెచ్ హరనాథ్ తెలిపారు. 2024- 25, 10 ఫలితాలలో తమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు విజయభేరీ మోగించారని ఆయన తెలిపారు. 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 11 మంది ఉండటం పాఠశాల గర్వకారణం అని చెప్పారు. మొత్తం 27 మంది విద్యార్థిని విద్యార్థులు పదిలో మంచి మార్కులతో 100% ఉత్తీర్ణత సాధించారని వివరించారు. వ్యవస్థాపకులే అధ్యాపకులుగా తమ విద్యాసంస్థ నడవడం తమ కు గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు విజ్ఞానంతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ



వికాసం పరి డవిల్ల చేయటం తాము బాధ్యతగా తీసుకుంటామని చెప్పారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

విచారణ చేయకుండా వర్కర్లను సస్పెండ్ చేయడం అన్యాయం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి వి.నాగేశ్వరావు, యాజమాన్యం వర్కర్ల అన్యాయంగా ఏకపక్షంగా సస్పెండ్ చేయటాన్ని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఖండించారు. శనివారం మంగళగిరి పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళగిరి డిపో జనరల్ బాడీ అత్యాసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.వి కృష్ణారావు, మంగళగిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు చిన్ని సత్యనారాయణలు మాట్లాడుతూ మంగళగిరి డిపో కార్యదర్శి వి.నాగేశ్వరావు యాజమాన్యం ఏకపక్షంగా సస్పెండ్ చేయడం అన్యాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి విచారణ లేకుండా జరిగిన పరిస్థితులపై నిజనిర్ధారణలు లేకుండా సస్పెండ్

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

చేయడం దారుణమని వారు అన్నారు. కండక్టర్ ఉద్యోగం చేయవలసిన వ్యక్తి కంట్రోలర్ కాని కంట్రోలర్‌గా వర్కర్లను ఇబ్బందికర పెడుతూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. అంతేకాకుండా కార్యదర్శిని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తో సంప్రదింపులు లేకుండా యాజమాన్యం సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించడం జరిగిందని, నిరసన కార్యక్రమాలు చేయాలని వారు అన్నారు అందులో భాగంగా సోమవారం ఎర్ర బ్యాడ్జీలతోటి నిరసన ప్రదర్శన జరుగుతుందని అలాగే తదుపరి రెండు రోజులు యాజమాన్యానికి మెమోరాండం ఇచ్చి చర్చించాలని చెప్పి నిర్ణయించడం జరుగుతుందని వారు అన్నారు.ఏపీ పి టి డి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, రీజనల్ అధ్యక్షులు కరీముల్లా, రీజనల్ కార్యదర్శి విజయ్ కుమార్, రీజనల్ కార్యనిర్వాహక కార్యదర్శి డి.వి.స్వామి, గుంటూరు జిల్లా మెకానిక్ సెక్షన్ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, రీజనల్ కోశాధికారి ఎస్.కె. కాసిం, రీజనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కె.వీరయ్య, మంగళగిరి డిపో అధ్యక్ష కార్యదర్శులు సాంబశివరావు, వి.ఎన్.రావు, నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తుళ్లూరులోని సచివాలయంలో తనిఖీ చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎ.శ్రావణ్ బాబు

వైద్య ఆరోగ్యశాఖాధికారి ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - తుళ్లూరు

జిల్లా ఇన్ ఛార్జ్ వైద్య ఆరోగ్యశాఖాధికారి,ఇమ్యునైజేషన్ అధికారి ఎ శ్రావణ్ బాబు స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తుళ్లూరు2, అనంతవరం సచివాలయంలో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వైద్య సిబ్బందికి విధి నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓఆర్ఎస్ కార్నర్ 11 గంటలలోపే వ్యాక్సిన్ వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇమ్యునైజేషన్ జిల్లా సూపర్ వైజర్ వివిఎస్ఆర్ శాస్త్రి, సిహెచ్ఓ, హెల్త్ సూపర్ వైజర్లు వెంకటరమణ, కె.నరసింహా రావు, హెల్త్ అసిస్టెంట్ ఎస్.కె.కరీం, ఆశాలు పాల్గొన్నారు.

158వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు శనివారం నాటికి 158 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో టి.దుర్గా భవాని, ఏ విజయశ్రీ, ఎం శివకుమారి, ఎస్.కె ఇమాంబి, ఈ సారమ్మ కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, డి.నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.పిచ్చయ్య, ఎం.గురవయ్య, వై.సాంబయ్య, డి.మాణిక్యరావు, తుపాకుల నాగేశ్వరరావు, కె.అగ్గయ్య, వి.లక్ష్మి, డి.రమణ, బి.సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు 3కె రన్, శారీ వాక్

ప్రజాశక్తి - మంగళగిరి

అంతర్జాతీయ మాతఅదినోత్సవం సందర్భంగా మంగళగిరి నేతన్నల కోసం మే 11 తేదీన సాయంత్రం 6 గంటల నుంచి స్థానిక ఎన్ఆర్ఐ హాస్పిటల్ నుంచి గౌతమబుద్ధా రోడ్డులోని బస్టాండ్ సెంటర్ వరకు త్రీ కే రన్, శారీ వాక్ వీ-వైబ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు శనివారం తెలిపారు. 3కె రన్, శారీ వాక్ కార్యక్రమంతో పాటు మంగళగిరి నేతన్న చేతులమీదుగా తయారైన వస్త్రాలతో 'మహిళల ఫ్యాషన్ షో', ప్రీతి ఆధ్వర్యంలో డీజే ఉంటుంది. వివరాల కోసం సెల్ నంబర్లు... 79976 03025, 90300 03025, 97051 34520 లలో సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమాలకు ఆస్టర్ రమేష్ హాస్పటల్స్, వేగ జ్యూయలర్స్, అహంప్రాణ ఫౌండేషన్, గ్రాండ్ విజయవాడ బైజీఆర్టీ, జేడీ ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్, ఇండియా ఇన్సూర్, ఫైకేర్ సర్వీసెస్ సంస్థలు స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నట్లుగా తెలిపారు.

రేపు కొల్లిపరలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - కొల్లిపర

మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలో సెంట్రల్ బ్యాంకు వద్ద నున్న రచ్చబండ మీద సోమవారం 12వ తారీకు పౌరసరఫరాలశాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి శనివారంతెలిపారు సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ ప్రజా వేదిక నిర్వహిస్తారు కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గంటారు కావున సంక్షేమ పథకాల అమలు సామాజిక సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు మండల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

హైకోర్టు జడ్జి జస్టిస్ జయసూర్యకు అధికారుల స్వాగతం

ప్రజాశక్తి-గుంటూరు

జస్టిస్ జయసూర్యకు బొకే అందచేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీ

జిల్లా జుడీషియల్ ఆఫీసర్స్ వర్క్‌షాప్‌లో పాల్గొనడానికి శనివారం జిల్లా కోర్టుకు వచ్చిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నినాల జయసూర్యకు జిల్లా ప్రధానన్యాయమూర్తి బి.సాయి కళ్యాణ చక్రవర్తి , జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు.

రేపటి నుండి ఐఏఎస్ ఫౌండేషన్ తరగతులు

ప్రజాశక్తి-గుంటూరు

కె.వి.ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్(సన్) ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ నుండి 22వ తేదీ వరకు పది రోజులు పాటు స్థానిక బ్రాడీపేట, 2/6లోని యుటిఎఫ్ సమావేశ మందిరంలో ఐఏఎస్ ఫౌండేషన్ అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకూ ఈ తరగతులు ఉంటాయన్నారు. ఐఏఎస్ ఫౌండేషన్ క్లాసులలో ఎడ్యుకేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ మాజీ కె ఎస్ లక్ష్మణరావు, నిష్ణాతులైన అధ్యాపకులు అవగాహన కల్పిస్తారన్నారు. సివిల్ సర్వీస్ ఐఏఎస్ పరీక్షల పట్ల పాఠశాల స్థాయి నుండి అవగాహన కల్పించటమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. కావున 8, 9 10 తరగతి ఇంటర్, డిగ్రీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగిం చుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు.

విజ్ఞాన్స్ వర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

ప్రజాశక్తి-గుంటూరు

సుధీర్‌ను అభినందిస్తున్న డాక్టర్ లావు రత్తయ్య

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ సన్నికంటి సుధీర్‌కు తమ యూనివర్సటీ మేనేజ్‌మెంట్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందించిందని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'అస్సెసింగ్ ది ఇంపాక్ట్ ఆఫ్ సెలిబ్రిటీ ఎండార్స్‌మెంట్ ఇన్ డిటర్మైనింగ్ ది కస్టమర్ బయ్యింగ్ ఇంటెన్షన్స్ ఏ స్టడీ అమాంగ్ ద సౌత్ ఇండియన్ బ్రాండెడ్ గోల్డ్ జువెల్లరీ కస్టమర్స్' అనే అంశంపై సుధీర్ పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శివకోటిరెడ్డి గైడ్‌గా వ్యవహరించారన్నారు. ఈ సందర్భంగా సుధీర్‌కు విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ నాగభూషణం, డీన్‌లు, అధిపతులు అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న జయరాజ్

కుల రహిత సమాజమే సర్వ శ్రేయోదాయకం

- ప్రజాకవి జయరాజ్

ప్రజాశక్తి-గుంటూరు

క్రీస్తుకు పూర్వం 500 ఏళ్ల క్రితమే అప్పటి దేశంలో నెలకొన్న సామాజిక అసమానతలు, కుల వివక్షతపై తన బోధనలతో తిరుగుబాటు చేసిన గౌతమ బుద్ధుడు, తన రాజ్యాంగ రచన ద్వారా బహుజనులకు పునర్జన్మ ఇచ్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను యువత ముందుకు తీసుకెళ్లాలని ప్రముఖ ప్రజాకవి జయరాజ్ పిలుపునిచ్చారు. ఎన్హిలేషన్ ఆఫ్ కాస్ట్ ఫ్యూషన్ (ఏసిఎఫ్) ఆంధ్రప్రదేశ్ కుల రహిత సమాజం ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేట లూథరన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు ఆవరణలో 'భారత రాజ్యాంగం సాధించిన ప్రగతి, అమలు తీరు', 'బహుజన వారియర్స్ జీవిత చరిత్రలు', ' అంబేద్కర్ రచనలు, ప్రసంగాలు' (17 సంపుటాలు) అంశాలపై ఓఎంఆర్ షీట్స్ ద్వారా వెయ్యి మంది పైగా విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు.తొలుత గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసిన అనంతరం ఏఎన్యూలో విద్యనభ్యసిస్తున్న మయన్మార్ బౌద్ధ భిక్షువులు ప్రార్థన చేశారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జయరాజ్ మాట్లాడుతూ సమాసమాజ నిర్మాణం కోసం, మహిళా అభ్యున్నతి కోసం కృషి చేసిన జ్ఞాన గురువు గౌతమ బుద్ధుడు శాస్త్రీయ ఆలోచన విధానాలను ఆచరణాత్మకంగా సకల మానవాళికి తన బోధనల చేత దిశా నిర్దేశం చేశారన్నారు. బహుజనులు బుద్ధిజం మీద మరింత సాధికారిక సాధించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ బుద్ధిస్ట్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూప రాణి మాట్లాడుతూ బుద్ధుని జీవితం, నైతికత ఆలోచన, బోధనలు ఆచరించిన జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువతరానికి ఆదర్శమన్నారు. సభకు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అధ్యక్షత వహించగా, బీపీ మండల్ మహాసేన డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు, ఏ గవర్రాజు, కేకే బోధి, డి రత్న ప్రదీప్, దేవరకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లకు దక్కని మోక్షం

నూతన పింఛన్ల జారీపై ప్రతిష్టంభన నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత వరకు ఈ అంశంపై స్పష్టమైన ఆదేశాలు రాలేదు. కొత్త పింఛన్లకు అవకాశం ఇవ్వకపోవడం వల్ల దాదాపు 20 నెలలుగా అర్హులైన ప్రజలు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. పలువురికి కార్డులు లేకపోవడం వల్ల పింఛన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండాపోయింది.కొత్త రేషన్ కార్డులకు రెండు రోజుల క్రితం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ కార్డులు ఉండి ఫించన్లు లేని వారికి ఇంత వరకు ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. 2023 జులైలో అప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న వాటిని క్లియర్ చేశారు. 2023 ఆగస్టు నుంచి ఇప్పటి వరకు దరఖాస్తులకే అవకాశం ఇవ్వలేదు. గత ప్రభుత్వ హయంలో ఏడాదికి రెండు సార్లు జనవరి, జులైలో కొత్త ఫించన్లు ఇచ్చే వారు. 2023 జులై తరువాత జనవరిలో గత ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదు. ఆ తరువాత ఎన్నికల కోడ్ రావడంతో ఈప్రక్రియ నిలిచిపోయింది. పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న వృద్దులు, వికలాంగులు, వితంతు వులు, ఒంటరి మహిళలు ఉమ్మడి జిల్లాలో దాదాపు 50 వేల మంది వరకు ఉన్నారు. ఎన్నికల తరువాత కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో పింఛన్ల కోసం వీరంతా ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం 11 నెలలు పూర్తయినా ఇంత వరకు క్లియరెన్సు ఇవ్వలేదు. గత 20 నెలలుగా 60 ఏళ్లు దాటిన వృద్దులు, భర్తను కోల్పోయిన వితంతువులు, ప్రమాదాల్లో వైకల్యంకు గురైన వికలాంగులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎదురుచూస్తున్నారు. వీరంతా గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కానీ ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాకపోవడం వల్ల నూతన పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం లేదని సంబంధిత ఉద్యోగులు చెబుతున్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు 50 ఏళ్లు దాటిన ఎస్‌సి,ఎస్‌టి,బిసిలకు పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. ఇంత వరకు ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు రాకపోవడం వల్ల 50 ఏళ్లు దాటిన అనేక మంది ఎదురు చూస్తున్నారు. వీరికి రేషన్ కార్డులు ఉన్నా పింఛన్లపై ఇంకా స్పష్టత లేదు. చాలా కాలంగా ఫించన్లు పొందుతూ గత 11 నెల్లో మృతి చెందిన వారి భార్యలకు కొత్త పింఛన్లు ఈనెల నుంచి మంజూరు చేస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఫించన్లు పొందుతున్న భర్తలను కోల్పోయిన దాదాపు 10 వేల మందికి కొత్తఫించన్లను మంజూరు చేశారు. ఇదే సమయంలో కొత్తగా ఫించన్ల కోసం ఎదురుచూస్తున్న వారికి మాత్రం ఎప్పటి నుంచి క్లియరెన్సు ఇస్తారన్నదీ ఇంకా స్పష్టమైన ఉత్తర్వులు రాలేదు. వీటి కోసం సంబంధిత అర్హత కలిగిన వారు ఎదురుచూస్తున్నారు. అలాగే దాదాపు 11 నెలల తరువాత రేషన్ కార్డులు లేని వారికి కార్డులు ఇస్తామని సచివాలయాల్లో దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ నెలాఖరు వరకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు.అయితే గత ప్రభుత్వ హయంలో దరఖాస్తు చేసుకుని నెంబరు కేటాయించిన వారు కూడా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిందేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. దీంతో మళ్లీ ఆధార్ అప్‌డేట్, విద్యుత్ వినియోగం ధృవపత్రం, ఆదాయం ధృవీకరణ పత్రాలతో ఆధార్ అప్‌డేట్ పత్రాలతో ప్రజలు సచివాలయాలకు క్యూ కడుతున్నారు. రేషన్ కార్డులు లేకపోవడం వల్ల అనేక మందికి ఆరోగ్యశ్రీ, ఫించన్లు, ఇతర సదుపాయాలకు చాలా కాలంగా దూరం అవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 30 వేల మంది వరకు కార్డులు లేక ఇబ్బంది పడుతున్నారు.

(ఎ.వి.డి.శర్మ)

టెన్త్ ర్యాంకర్లకు యుటిఎఫ్ అభినందన

- ఇళ్లకు వెళ్లి విద్యార్థులు, తల్లిదండ్రులకు సత్కారం

ప్రజాశక్తి-గుంటూరు

సాజియాను అభినందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

పదవ తరగతి పరీక్షలలో పాఠశాల స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులను యుటిఎఫ్ నాయకులు అభినందించారు. శనివారం ప్రత్తిపాడు మండలంలోని పలు జెడ్పీ హైస్కూల్స్‌లో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులను వారి ఇళ్లకు వెళ్లి గ్రామస్థుల సమక్షంలో విద్యార్థులను అభినందించి, తల్లి దండ్రులను సత్కరించారు. మెడల్, ప్రశంసా పత్రం, స్టీఫెన్ హేకింగ్ బుక్ అందజేసి అభినందించారు. కోయవారిపాలెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి పి.రాజేష్(548) తిక్కిరెడ్డి పాలెం జెడ్పీహైస్కూల్ అల్లడి సందీప్(508), గొట్టిపాడు జెడ్పీహైస్కూల్ విద్యార్థిని షేక్.సాజియా(576), వంగిపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి కూచిపూడి లిఖిత్(579), పాతమల్లాయపాలెం జెడ్పీహైస్కూల్ విద్యార్థి జె.పవిత్ర(553), ప్రత్తిపాడు జెడ్పీహైస్కూల్ నందనం కీర్తి(574), చినకోండ్రుపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఆర్.ప్రియనందిని(557), యనమదల జెడ్పీ హైస్కూల్ గుంజి స్వర్ణదీక్ష(585)లనుఈ సందర్భంగా అభినంది ంచారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా పిల్లల భవిష్యత్తును ఇదే రీతిలో తీర్చిదిద్దాలని తల్లిదండ్రుల్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు అన్ని రకాల సదుపాయాలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నాయని, కావున తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రజలను కోరారు. ప్రభుత్వ బడిలోనే సహజ సిద్ధమైన విద్య లభిస్తుందని అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఫస్ట్ ర్యాంకు సాధించిన 8 మంది విద్యార్థులలో 6 గురు బాలికలు ఉండడం విశేషం అన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ మాట్లాడుతూ ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని కొనియాడారు.భవిష్యత్‌లో ఉన్నత విద్యా అవకాశాలపై తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కోయవారిపాలెం, తిక్కిరెడ్డిపాలెం, గొట్టిపాడు జెడ్పీ హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు పి.విజయలక్ష్మి, కె.వెంకటేశ్వరరావు, జి.వేణుగోపాలరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్, జిల్లా కార్యదర్శులు ఎండి.షకీలాబేగం, కె.ప్రేమ్‌కుమార్, ఎం.గోవిందు, మండల అధ్యక్షుడు రవికుమార్, నాయకులు నారాయణ, ప్రసాదు పాల్గొన్నారు

సిహెచ్‌ఒల సమ్మెకు ఏఎన్‌ఎంల సంఘం మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న అన్నమ్మ

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యల పరిష్కారం కొరకు చేపట్టిన నిరవధిక సమ్మె 13వ రోజు కొనసాగుతుంది. శనివారం గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో సచివాయ ఏఎన్ఎంల సంఘం (సిఐటియు) రాష్ట్ర నాయకురాలు కె. అన్నమ్మ పాల్గొని సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల అసోసియేషన్ గుంటూరు జిల్లా జనరల్ సెక్రటరీ పల్లపాటి లింగరాజు, వైస్ ప్రెసిడెంట్ జి.వనజ మాట్లాడుతూ తాము అడుగుతున్న వేతన సవరణ అంశంకానీ పెండింగ్ బకాయిలు వంటివి గొంతెమ్మ కోర్కెలు కాదన్నారు. గత 6 సంవత్సరాలుగా ఒక్క రూపాయి వేతనం పెరగకపోగా రెండు సంంవత్సరాలుగా ఉన్న బకాయిల కోసం ఇలా సమ్మె రూపంలో ప్రభుత్వానికి మా బాధను వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా మా ఘోష మా ఆవేదన పట్టించుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంసిఏ ట్రెజరర్ సంధ్య, కో ఆర్డినేటర్ దీక్షిత, జిల్లా నాయకులు రవితేజ, జహీర్, జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు